# సిపిఎం, సిఐటియు నుండి రోశపతి సస్పెండ్

**హుజూర్‌నగర్‌టౌన్ సెప్టెంబర్ 04 ప్రభాతవార్త**



సిపిఎం, సిఐటియు నుండి శీతల రోషపతిని సస్పెండ్ చేస్తున్నట్లు హుజూర్‌నగర్ సిపిఎం పట్టణ కార్యదర్శి నాగారపు పాండు తెలిపారు. ఆదివారం స్థానిక సిపిఎం పార్టీ కార్యాలయంలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ జిల్లా సిఐటియు ఉపాధ్యక్షునిగా రోశపతి పార్టీ నిర్ణయాలకు వ్యతిరేకంగా పని చేస్తున్నందున పార్టీ ప్రాథమిక సభ్యత్వం రద్దు చేసి సిఐటియు నుండి సస్పెండ్ చేశామని తెలిపారు. గత కొంతకాలంగా రోషపతి పార్టీతో సమన్వయం లేకుండా ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నాడని తెలిపారు. పార్టీకి నష్టం కలిగిస్తూ తను పనిచేస్తున్న ప్రజా సంఘాన్ని ఆర్థిక వనరుగా వాడుకుంటున్నాడని, రోషపతి ప్రవర్తన వలన పార్టీకి తీవ్ర నష్టం జరుగుతుందన్నారు. ఇక నుండి పార్టీకి, అతనికి ఎటువంటి సంబంధం లేదన్నారు. ఈ సమావేశంలో పార్టీ జిల్లా కమిటి సభ్యులు పల్లె వెంకటరెడ్డి, దుగ్గి బ్రహ్మం, పట్టణ కార్యదర్శివర్గ సభ్యులు తుమ్మకొమ్మ యోనా, జక్కుల వెంకటేశ్వర్లు, రేపాకుల మురళి, పాశం వెంకటనారాయణ, శీలం శ్రీను, చిన్నం వీరమల్లు, శీలం వెంకన్న, నర్సింగ్ లింగమ్మ, వట్టెపు సైదులు, పోసనబోయిన హుస్సేన్ తదితరులు పాల్గొన్నారు.

# అవినీతి చేశానని నిరూపిస్తే జైలుకు వెళ్లడానికైనా సిద్ధం ..

## – అనుచరులతో క్లబ్‌లు పెట్టించిన ఘనత ఉత్తమ్‌ది

**హుజూర్‌నగర్‌టౌన్ సెప్టెంబర్ 04 ప్రభాతవార్త**

ఉత్తమ్‌కుమార్‌రెడ్డి మతిభ్రమించి మాట్లాడుతున్నారని, తాను అవినీతి చేశానని నిరూపిస్తే జైలుకు వెళ్లడానికైనా సిద్ధంగా ఉన్నానని ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి అన్నారు. ఆదివారం పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో కోదాడ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్యయాదవ్‌తో కలిసి ఆయన మాట్లాడారు. ఉత్తమ్‌కుమార్‌రెడ్డి రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీని నిండా ముంచి వైరాగ్యంతో ఆయన చేసిన తప్పులు ఇంకొ కరికి ఆపాదిస్తున్నాడని మండిపడ్డారు. తన అక్రమాలకు పోలీస్‌స్టేషన్‌లు వాడుతున్నారని, మునగని ఊళ్లను ముని గినట్లుగా పులిచింతల పునరావాస కేంద్రాలలో తన అనుచరులకు ఒక్కొక్కరికి వందల ప్లాట్లు ఇప్పించానని ఆరోపించారు. కోదాడ, హుజూర్‌నగర్‌లలో లోకల్ లీడర్లను ఎదగకుండా చేసిన ఘనత ఉత్తమ్‌దన్నారు. అడ్డగోలుగా సంపాదించిన కోట్ల రూపాయలను రెండు నియోజకవర్గాలలో ఉత్తమ్ దంపతులు ఖర్చు పెడుతున్నారని ఆరోపించారు. తాను అభివృద్ధి చేయడానికి రాజకీయాలలోకి వచ్చానని ఎన్నికల ముందు ఇచ్చిన మానిఫెస్టోలో వంద శాతం పనులు పూర్తి చేశామన్నారు. అదేవిధంగా కోదాడ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్ మాట్లాడుతూ ఉత్తమ్ వ్యక్తి గత ప్రతిష్ట, మనుగడ కోసమే తమపై అభాండాలు మోపుతున్నారని అన్నారు. తన అనుచరులతో డబ్బులు పెట్టించి రాష్ట్రవ్యాప్తంగా పేరు సంపాయించాడని అన్నారు. రెండు నియోజకవర్గాలలో ఉత్తమ్ చేసిన అభివృద్ధి శూన్య మన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో రైతుల కోసం తీసుకువచ్చిన ప్రతి పథకంలో ఉత్తమ్‌కు అవినీతి అస్త్రం ఉందన్నారు. తమపై అసత్యప్రచారాలు చేస్తున్న ఉత్తమ్‌కు ప్రజలే తగిన బుద్ధి చెపుతారన్నారు. ఈ సమావేశంలో మార్కెట్ కమిటి చైర్మన్ కడియం వెంకటరెడ్డి, ఎంపిపి గూడెపు శ్రీనివాస్, జడ్‌పిటిసి కొప్పుల సైదిరెడ్డి, పట్టణ టిఆర్ ఎస్ పార్టీ అధ్యక్షుడు చిట్యాల అమర్‌నాథ్‌రెడ్డి, కుంట సైదులు, ఎడ్ల విజయ్, నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

# సూర్యదేవునికి సహస్రనామ అర్చనలు

**మేళ్ళచెరువు సెప్టెంబర్ 04 ప్రభాతవార్త**



స్థానిక శ్రీవాసవీభవన్ ఆవరణలో ఆదివారం గణపతిస్వామివారి నవరాత్రుల ఉత్సవాల కార్యక్రమాలలో భాగంగాసూర్యదేవునికి సహస్రనామ అర్చనలు, గణపతిస్వామివారికి, శ్రీవాసవిమాత అమ్మవారికి పంచామృతాభిషేకములు, అష్టోత్తర శతనామార్చనలు, సప్తహారతులు, భజనలు, వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు కన్నులపండువగా జరిగాయి. ఈ కార్యక్రమాలలో భారీ సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

# నిరుపేద కుటుంబానికి చెక్కులు అందజేత

**తిరుమలగిరి సెప్టెంబర్ 04 ప్రభాతవార్త**



తిరుమలగిరి మున్సిపాల్టీపరిధిలోని నెలిబండతండాకు చెందిన శిరీష కుటుంబానికి రూ.24వేల చెక్కును అందజేశామని బిజెపి తుంగతుర్తి నియోజకవర్గ ఇన్‌ఛార్జ్ కడియం రామచంద్రయ్య చెప్పారు. ఆదివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ నెలిబండతండాకు చెందిన బాణోతు శిరీష కుమారుడు ఇటీవల అనారోగ్యంతో ఆస్పత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందారు. వారి కుటుంబానికి వైద్య ఖర్చులు ప్రభుత్వం నుండి అందించాలని కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి దృష్టికి తీసుకు వెళ్లగా స్పందించిన మంత్రి ప్రభుత్వం నుండి రూ.24వేల చెక్కును పంపించారని తెలిపారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా అధికార ప్రతినిది మేడబోయిన యాదగిరి, కొండా సోమయ్య, మున్సిపాల్టీ అధ్యక్షుడు మూల వెంకటరెడ్డి, నీర్మాల మల్లయ్య, జిల్లా గిరిజన మోర్చా ఉపాధ్యక్షులు సంతోష్‌నాయక్, శ్రీనివాసరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్ర మహాసభలకు బయలుదేరిన సిపిఐ నాయకులు

**తిరుమలగిరి సెప్టెంబర్ 04 ప్రభాతవార్త**

రంగారెడ్డి జిల్లా శంషాబాద్‌లో జరుగుతున్న సిపిఐ 3వ రాష్ట్ర మహాసభలకు సిపిఐ పార్టీ నాయకులు తిరుమలగిరిమండలం నుండి బయలుదేరి వెళ్లారు. సిపిఐ రాష్ట్ర కమిటి సభ్యులు ఎల్లెంల యాదగిరి, జిల్లా కమిటి సభ్యులువాసిరెడ్డి సోమిరెడ్డి, మండల కార్యదర్శి ఎండి.ఇక్బాల్, యువజన నాయకులు శ్రీకాంత్, ఉప్పలయ్య, వెంకన్న, అశోక్, మనీషా, యాదమ్మ, అంజమ్మ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా నృసింహుని నిత్య కళ్యాణం

**మఠంపల్లి సెప్టెంబర్ 04 ప్రభాతవార్త**

ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన మట్టపల్లి లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో స్వామివారి నిత్యకళ్యాణం కోవిడ్ నిబంధనలు పాటిస్తూ ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆదివారం ఆలయంలో ప్రత్యేక పూజలు, అర్చనలు జరిగాయి. కళ్యాణాన్ని తిలకించేందుకు వివిధ ప్రాంతాలనుండి భక్తులు పెద్ద సంఖ్యలో హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించి స్వామివారి కళ్యాణంను తిలకించి తరించారు. అర్చకులు స్వామివారి కళ్యాణాన్ని శాస్త్రోక్తంగా నిర్వహించిన అనంతరం తీర్థప్రసాద వినియోగం తదితర కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ అనువంశిక ధర్మకర్తలు చెన్నూరు మట్టపల్లిరావు, విజయ్‌కుమార్, ఈవో సిరికొండ నవీన్, అర్చకులు, భక్తులు పాల్గొన్నారు.

# పెద్ద చెరువు వద్ద గణేష్ నిమజ్జన ఏర్పాట్లు పూర్తి

**కోదాడ టౌన్, సెప్టెంబర్ 4 ప్రభాతవార్త**

పురపాలక సంఘ పరిధిలోని వినాయక విగ్రహాల నిమజ్జనం కొరకు అనంతగిరి రోడ్డులో ఉన్నటువంటి పెద్ద చెరువు దగ్గర మున్సిపల్‌శాఖ ఆధ్వర్యంలో అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు మున్సిపల్ చైర్‌పర్సన్ వనపర్తి శిరీష లక్ష్మీనారాయణ తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ నిమజ్జనం కోసం క్రేన్, భక్తుల స్నానాల కోసం నీటి వసతి, విశ్రాంతి తీసుకునేందుకు టెంట్లు, కుర్చీలు, ఆహ్లాదం కోసం సౌండ్ బాక్సులు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ నెల 10వ తారీఖు వరకు మున్సిపల్ సిబ్బంది అందుబాటులో ఉంటారని తెలిపారు. భక్తులందరూ భక్తిశ్రద్దలతో శాంతియుతంగా నిమజ్జన ఉత్సవాలు నిర్వహించుకోవాలని తెలిపారు.

# కార్పొరేట్ విద్యను సామాన్యుడికి చేరువ చేసిన ఘనుడు కెసిఆర్

**కోదాడ రూరల్, సెప్టెంబర్ 4 ప్రభాతవార్త**



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ఈ నెల 5వ తేదీ నుండి 11 వరకు నిర్వహిస్తున్న స్వచ్ఛ గురుకులాల పోస్టర్‌ను ఆదివారం ఎంపిపి చింత కవితారెడ్డి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం విద్యకు, విద్యాలయాలకు అధిక ప్రాధ్యాతనిస్తూ కార్పొరేట్ విద్యను సామాన్యుడికి చేరువ చేయడమే కాకుండా నాణ్యమైన విద్యను అందిస్తూ విద్యార్థులకు ఉజ్వల భవిష్యత్‌ను అందించడానికి అహర్నిశలు కృషి చేస్తుందన్నారు. ఎమ్మెల్యే బొల్లం మల్లయ్యయాదవ్ విద్యకు అధిక ప్రాధ్యాత కలిస్తూ విద్యా సంబంధిత విషయాలలో ప్రత్యేక చొరవ చూపిస్తూ విద్యార్థుల భవిష్యత్‌కు బంగారు బాటలు వేస్తున్నారని, ఈ స్వచ్ఛ గురుకుల్ కార్యక్రమాన్ని భాధ్యతగా తీసుకుని లక్ష్య సాధనకు కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో నెమలిపురి కాలనీ ప్రిన్సిపాల్ వెంకటేశం, వైస్ ప్రిన్సిపాల్ కవితారాణి, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# కిట్స్ కళాశాలలో ఆంగ్లంపై క్విజ్ కాంపిటీషన్

**కోదాడ రూరల్, సెప్టెంబర్ 4 ప్రభాతవార్త**

స్థానిక కిట్స్ మహిళా ఇంజనీరింగ్ కళాశాలలో ఉపాధ్యాయ దినోత్సవాన్ని పురస్కరించుకుని నేడు కళాశాలలోని ఇంజనీరింగ్ ప్రథమ సంవత్సరం ఎలక్ట్రానిక్ కమ్యూనికేషన్ ఇంజనీరింగ్, సివిల్ విభాగం విద్యార్థినిల ఆధ్వర్యంలో ఆంగ్ల భాషపై క్విజ్ పోటీని నిర్వహిస్తున్నట్లు కళాశాల అకాడమిక్ డైరెక్టర్ సిహెచ్. నాగార్జునరావు తెలిపారు. ఉదయం 9:30 గంటలకు కళాశాలలోని సెమినార్ హాల్ నందు కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

# గ్రామాల్లో వినాయక నిమజ్జనాలు

**నడిగూడెం, సెప్టెంబర్ 4 ప్రభాతవార్త**

మండలంలోని పలు గ్రామాల్లో ఆదివారం వినాయక నిమజ్జనం చేపట్టారు. 5వ రోజు కావడంతో వినాయక విగ్రహాన్ని గ్రామ వీధుల్లో ఊరేగింపు నిర్వహించి నినాదాలు చేస్తూ సాగర్ ఎడమ కాలువలో నిమజ్జనం చేశారు. నడిగూడెం, రత్నవరం, సిరిపురం, వల్లాపురం తదితర గ్రామాల్లో నిమజ్జన కార్యక్రమాలు శోభాయమానంగా జరిగాయి. అదే విధంగా గ్రామాల్లో నవరాత్రి ఉత్సవాలు కొనసాగుతున్నాయి. పలువురు దంపతులు పీటలపై కూర్చుని పూజా కార్యక్రమాల్లో పాల్గొన్నారు. చేపట్టిన పనులు నిర్విఘ్నంగా పూర్తి అవ్వాలని విఘ్నేశ్వరుడిని ప్రార్థించారు. తీర్థప్రసాదాల వినియోగంతో కార్యక్రమం ముగిసింది.

# సైదానాయక్‌కు కీర్తి పురస్కారం అవార్డు

**కోదాడ టౌన్, సెప్టెంబర్ 4 ప్రభాతవార్త**

మున్సిపల్ పరిధిలోని బాలాజీనగర్‌లో తన స్వంత స్థలంలో దాతల సహకారంతో గ్రంధాలయ భవనాన్ని నిర్మించి గత రెండు దశాబ్దాలుగా విద్యార్థులు, పాఠకులకు సేవలందిస్తున్న సైదానాయక్‌కు పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం కీర్తి పురస్కారాన్ని అందజేసింది. ఉభయ తెలుగు రాష్ట్రాల్లో వివిధ రంగాల్లో విశేష కృషి చేస్తున్న పలువురిని వారి సేవలను గుర్తించి పురస్కారాలను అందజేస్తుందని, అందులో భాగంగా తనను కీర్తి పురస్కారానికి ఎంపిక చేసిందని సైదానాయక్ తెలిపారు. ఈ సందర్భంగా సైదానాయక్‌ను పలువురు అభినందించారు. పార సీతయ్య, వేముల వెంకటేశ్వర్లు, డివిరావు, పాలూరి సత్యనారాయణ, తోట శ్రీను, వీరారెడ్డి, యాదా సుధాకర్, బాలాజి, జగ్గు, వాల్యా, పంతుల్యా, ఖాదర్ సాహెబ్, వెంకట్‌రెడ్డి, రవికుమార్, నరేందర్ నాయక్ తదితరులు సైదానాయక్‌ను అభినందించారు.

# నేటి నుండి స్వచ్ఛ గురుకుల కార్యక్రమం

**నడిగూడెం, సెప్టెంబర్ 4 ప్రభాతవార్త**

నేటి నుండి తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల విద్యాలయాల్లో స్వచ్ఛ గురుకుల కార్యక్రమం నిర్వహించనున్నారు. ఈ నెల 11 వరకు రోజుకొక కార్యక్రమాన్ని చేపట్టే విధంగా గురుకుల విద్యాలయాల సంస్థ కార్యదర్శి రోనాల్డ్ రోస్ ఉత్తర్వులు జారీ చేశారు. ఇందుకు సంబంధించిన ఆహ్వాన పోస్టర్లు, కరపత్రాలను స్థానికంగా ఆదివారం ఎంపిపి యాతాకుల జ్యోతి మధుబాబు, జడ్పీటీసీ, సోషల్ వెల్ఫేర్ స్టాండింగ్ కమిటీ చైర్‌పర్సన్ బాణాల కవిత నాగరాజు, సర్పంచ్ గడ్డం నాగలక్ష్మి మల్లేష్ యాదవ్, ఎంపిటిసి గుండు శ్రీనివాస్, ఉపసర్పంచ్ నసీమా, ప్రిన్సిపాల్ ఎ. వెంకటేశ్వర్లు, పేరెంట్స్ కమిటీ చైర్మన్ దాసరి శ్రీనివాస్ విడుదల చేశారు. కార్యక్రమ విజయవంతానికి సహకరించాలని కోరారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పాఠశాల పరిసరాలను పరిశుభ్రంగా ఉంచే విధంగా కార్యక్రమాన్ని చేపట్టారు. స్వచ్ఛ గురుకుల కార్యక్రమంతో పాఠశాలల పరిసరాలు ఆకర్షణీయంగా రూపుదిద్దుకోనున్నాయి. పరిసరాలతో పాటు హాస్టల్ భవనాలను శుభ్రం చేయడం, మరుగుదొడ్లు, మంచి నీటి ట్యాంకులు శుభ్రపర్చడం, పరిసరాల పరిశుభ్రతపై అవగాహన కల్పించడం తదితర కార్యక్రమాలను చేపడుతున్నందున విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# అర్హులందరికీ పెన్షన్లు ఇవ్వాలి

**నడిగూడెం, సెప్టెంబర్ 4 ప్రభాతవార్త**



తెలంగాణ ప్రభుత్వం కొంత మందికి మాత్రమే ఆసరా పెన్షన్లు మంజూరు చేసిందని, అర్హులందరికీ వచ్చేలా చూడాలని రాష్ట్ర బిజెపి నాయకులు ఒర్సు వేలంగిరాజు అన్నారు. మండలంలోని రత్నవరం గ్రామంలో ఆదివారం జరిగిన బిజెపి కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. కొంత మందికి పెన్షన్లు ఇచ్చి ముఖ్యమంత్రి కెసిఆర్ మరోసారి మోసం చేశారన్నారు. అందరికి పెన్షన్లు వచ్చేంత వరకు బిజెపి పోరు సాగిస్తుందన్నారు. రాష్ట్రంలో పరిపాలనను విస్మరించి ముఖ్యమంత్రి కెసిఆర్ ఇతర రాష్ట్రాల పర్యటన ప్రారంభించారన్నారు. కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టి అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను గ్రామాల్లో విస్తృతంగా ప్రచారం చేయాలన్నారు. టిఆర్‌ఎస్‌కు ఉప ఎన్నికలు వస్తే తప్ప ప్రజల సంక్షేమం గుర్తుకు రావడం లేదన్నారు. ప్రజా సమస్యల పరిష్కారానికి ఉద్యమిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో మండల బిజెపి అధ్యక్షుడు దున్నా సతీష్, మునగాల మండల అధ్యక్షుడు భద్రంరాజు కృష్ణప్రసాద్, ఉపాధ్యక్షుడు ఎస్‌కె లతీఫ్, పరబ్రహ్మాచారి, బండారు శోభారాణి, గోపాల్‌రెడ్డి, వినయ్ తదితరులు పాల్గొన్నారు.

# స్నేహితుల ఆర్థిక సహాయం

**నడిగూడెం, సెప్టెంబర్ 4 ప్రభాతవార్త**



మండలంలోని వల్లాపురం గ్రామానికి చెందిన కొప్పెర వీరబాబు ఇటీవల మృతి చెందగా స్పందించిన స్నేహితులు మృతుని కుటుంబ సభ్యులకు ఆదివారం ఆర్థిక సహాయం అందజేశారు. 1998-99 విద్యా సంవత్సరంలో సిరిపురం ఉన్నత పాఠశాలలో 10వ తరగతి పూర్తి చేసిన పూర్వ విద్యార్థులు వీరబాబు కుటుంబ సభ్యులకు రూ. 1.50 లక్షలు ఆర్థిక సహాయం అందించారు. మృతుడి కుమార్తె కొప్పెర దీక్షిత పేరు మీద పోస్టాఫీస్‌లో 10 సంవత్సరాలకు గాను ఫిక్సిడ్ డిపాజిట్ చేయించి పత్రాలను కుటుంబ సభ్యులకు అందజేశారు. కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పారు. తమ వంతు సహకారం అందిస్తామని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా వీరబాబు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు.

# అన్నదాన కార్యక్రమం

**అనంతగిరి, సెప్టెంబర్ 4 ప్రభాతవార్త**



మండల పరిధిలోని వాయిలసింగారం గ్రామపంచాయితీ సమీపంలో కొలువై ఉన్న వినాయక మండపం వద్ద ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాన్ని ఆదివారం ఎంపిపి చుండూరు వెంకటేశ్వర్లు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అన్ని దానాల్లోకెల్ల అన్నదానం శ్రేష్ఠమైన్నదని, మహోన్నతమైనదన్నారు. గణేష్ నవరాత్రులు నిర్వహిస్తున్న కమిటీ సభ్యులను, దాతలను అభినందించారు. అన్నదాన కార్యక్రమానికి సహకరించిన వారిలో మాజీ సర్పంచ్‌లు వెంపటి రూపా, వెంపటి వెంకటేశ్వరరావు, అల్లు రమేష్ అనిత, కొల్లు కళావతి, శ్రీనివాసరావు, దాములూరి సతీష్, కొల్లు స్వప్న సుబ్బారావు, గద్దె సరళ రామారావు, చుండూరు సింధు అనిల్, గంట సత్యనారాయణ పుష్పవతి, పగిడి రామారావు, రాణి, గద్దె రఘు, కోపూరి కరుణ, కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# చెరువులో దళారుల జోక్యం తగదు

**అనంతగిరి, సెప్టెంబర్ 4 ప్రభాతవార్త**

కోదాడ పెద్ద చెరువులు దళారీ వ్యవస్థ జోక్యం తగదని, చెరువులో పెట్టుబడులు పెట్టి చేపలు పట్టేందుకు అవకాశం లేకుండా చేస్తున్నారని, తక్షణమే ప్రభుత్వం స్పందించి దళారీ వ్యవస్థను నివారించాలని పెద్ద చెరువు మత్స్య సంఘం సభ్యులు, ఖానాపురం గ్రామానికి చెందిన గాదె మహేష్ డిమాండ్ చేశారు. మండల పరిధిలోని ఖానాపురంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఖానాపురం, వెంకట్రాంపురం, కోదాడలకు చెందిన 570 మంది సభ్యులు చెరువుపై ఆధారపడి జీవనం సాగిస్తున్నారని, సభ్యులను బలోపేతం చేసేందుకు కోట్ల రూపాయల ఖర్చుతో ఉచితంగా చేప పిల్లలను పంపిణీ చేస్తుంటే కొంత మంది సంఘ నాయకులు దళారీ వ్యవస్థను ప్రోత్సహించి పెట్టుబడులు పెట్టించి సభ్యులు చేపలు పట్టకుండా చేస్తున్నారని ఆరోపించారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి దళారులు లేకుండా సభ్యులు నేరుగా చేపలు పట్టుకునేలా చర్యలు తీసుకోవాలని కోరారు.

# మహా అన్నదాన కార్యక్రమం

**మునగాల, సెప్టెంబర్ 4 ప్రభాతవార్త**



మండల కేంద్రంలోని రెడ్డినగర్‌లో వారి ఆధ్వర్యంలో గణేష్ నవరాత్రి ఉత్సవాల సందర్భంగా గాయం సత్యనారాయణరెడ్డి పద్మ, గాయం రాజశేఖర్‌రెడ్డి జ్యోతి దంపతుల సహకారంతో గణేష్ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో మహా అన్న సంతర్పణ కార్యక్రమాన్ని ఆదివారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పలువురు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థప్రసాదాలు స్వీకరించి అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఉత్సవ కమిటీ సభ్యులు, దాతలు, భక్తులు పాల్గొన్నారు.

# ప్రత్యేక హోదా కల్పించాలని వినతి

**నడిగూడెం, సెప్టెంబర్ 4 ప్రభాతవార్త**



గ్రామపంచాయితీలలో పనిచేసే బిల్ కలెక్టర్‌లు, కారోబార్‌లకు ప్రత్యేక హోదా కల్పించాలని కోరుతూ ఆదివారం ఎమ్మెల్యే బొల్లం మల్లయ్యయాదవ్‌కు వినతిపత్రం అందజేశారు. 30 సంవత్సరాలుగా వివిధ రకాల పనులు చేయించుకుంటూ సరిపడా వేతనాలు చెల్లించడం లేదన్నారు. 51 జీవో ప్రకారం మల్టీపర్పస్ వర్కర్లుగా గుర్తించారన్నారు. అర్హతలు ఉన్నప్పటికీ ప్రత్యేక హోదా కల్పించడంలో జాప్యం చేస్తున్నారన్నారు. 11వ పిఆర్‌సి ప్రకారం అన్ని శాఖల ఉద్యోగులకు వేతనాలు పెంచారని, తమకు మాత్రం వేతనాలు పెంచలేదన్నారు. నెలకు రూ. 21 వేలు వేతనం చెల్లించాలన్నారు. ప్రభుత్వం దృష్టికి సమస్యలు తీసుకెళ్లి పరిష్కరించాలన్నారు. ఈ కార్యక్రమంలో నాగేశ్వరరావు, సైదాచారి, నాగరాజు, నర్సయ్య, వెంకటేశ్వర్లు, శ్రీకాంత్, రఫీ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా గణేష్ ఉత్సవాలు..పలు చోట్ల అన్నదానం

**మిర్యాలగూడ క్రైం, సెప్టెంబర్ 4 ప్రభాతవార్త**



మిర్యాలగూడ పట్టణంలోని ఇందిరమ్మకాలనీ-4 వార్డులో ఆదివారం అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. సుమారు 400మందికి అన్నదాన కార్యక్రమాన్ని చేశారు. దాతలు మేమిరెడ్డి నాగేందర్‌రెడ్డి 50కిలో బియ్యం, వాసుదేవ్-25కిలు, మంగ్యానాయక్ -కూరగాయలు, సాధినేని శ్రీనివాస్‌రావులు సహకారం అందజేశారు. ఈ కార్యక్రమంలో సూరోజు సాంబశివచారి, మారం శ్రీనివాస్‌రెడ్డి, రాచకొండ శ్రీను, చంద్రయ్య, మునగాల ప్రవీణ్, ఎ.శ్రీను, దేవయ్య, కొండల్‌రెడ్డి, తులసీరామ్, బాలకృష్ణ, నాగార్జున తదితరులు పాల్గొన్నారు. అదే విధంగా పట్టణంలోని రెడ్డికాలనీ యూత్ కమిటి అధ్వర్యంలో గణేష్ నవరాత్రి ఉత్సవాలు వైభవంగా నిర్వహించారు. వారణాసిలోని గంగానది మట్టితో తయారు చేసిన వినాయక ప్రతిమను దర్శించుకునేందుకు భక్తులు పెద్ద సంఖ్యలో వస్తున్నారని ఉత్సవ కమిటి ప్రతినిధి కందగట్ల అశోక్ అదివారం పేర్కొన్నారు. ఐదో రోజు నిర్వహించిన సరస్వతి పూజాలో 300మంది విద్యార్థులు కుంకుమ అర్చన పూజ చేశారు. పిల్లల్లో భక్తి భావం పెంపొందించడమే లక్ష్యంగా కార్యక్రమం చేసినట్లు పేర్కొన్నారు.

# అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించిన ఎస్పీ రాజేంద్రప్రసాద్

**కోదాడ రూరల్, సెప్టెంబర్ 4 ప్రభాతవార్త**



గణేష్ నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా పట్టణంలోని శ్రీమన్నారాయణ కాలనీలో ఏర్పాటు చేసిన మట్టి వినాయక విగ్రహం వద్ద ఆదివారం జయవరపు పరమేశ్వరి ఫౌండేషన్ ఆధ్వర్యంలో భక్తులకు నిర్వహించిన అన్నదాన కార్యక్రమాన్ని జిల్లా ఎస్పీ రాజేంద్రప్రసాద్ ప్రారంభించారు. అంతకు ముందు విగ్రహం వద్ద ఆయన ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గణేష్ నిమజ్జనాన్ని ప్రశాంతంగా జరుపుకోవాలని కోరారు. పోలీస్ శాఖ నిబబంధనలు తప్పక పాటించాలన్నారు. నవరాత్రుల సందర్భంగా భక్తులకు అన్నదానం నిర్వహించిన పరమేశ్వరి ఫౌండేషన్ వారిని ఆయన అభినందించారు. ఈ కార్యక్రమంలో డిఎస్పీ వెంకటేశ్వరరెడ్డి, సిఐ శివశంకర్‌నాయక్, సర్కిల్‌లోని సిఐలు, ఎస్ఐలు, గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# భక్తి శ్రద్దలు అలవర్చుకోవాలి: ఎన్‌బిఆర్ ఫౌండేషన్ సిద్దార్థ

**మిర్యాలగూడ అర్బన్, సెప్టెంబర్ 4 ప్రభాతవార్త**



యువత విద్యార్థులు భక్తి శ్రద్దలు అలవర్చుకోవాలని మిర్యాలగూడ ఎమ్మెల్యే తనయుడు, ఎన్‌బిఆర్ ఫౌండేషన్ చైర్మన్ నల్లమోతు సిద్దార్థ అన్నారు. నవరాత్రి వేడుకల్లో భాగంగా అదివారం పట్టణంలోని చైతన్యనగర్, తాళ్లగడ్డ, హనుమాన్‌పేట, అశోక్‌నగర్ తదితర కాలనీల్లో మండపాల వద్ద పూజలు చేసి అన్నదాన కార్యక్రమాలను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్‌చైర్మన్ కుర్రా కోటేశ్వర్‌రావు, పెద్ది శ్రీనివాస్‌గౌడ్, కౌన్సిలర్లు బంటు రమేష్, సాధినేని స్రవంతిశ్రీనివాస్‌రావు, స్వర్ణలతవజ్రం, తలకోల సుజాత, నాయకులు లక్ష్మినారాయణ, టూటౌన్ సిఐ సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# అనుమానాస్పదస్థితిలో మహిళ మృతి

**మిర్యాలగూడ క్రైం, సెప్టెంబర్ 4 ప్రభాతవార్త**

మిర్యాలగూడ పట్టణం తాళ్లగడ్డలో అదివారంలో వరకాల సత్తెమ్మ(65) అనే వృద్దురాలు అనుమానాస్పదస్థితిలో మృతి చెందింది. స్థానికులు, వన్‌టౌన్ పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం తాళ్లగడ్డకు చెందిన వరకాల సత్తెమ్మ తన కుమారుడు నడిపే టిఫిన్‌సెంటర్‌లో సహాయకురాలిగా ఉంటుంది. శనివారం రాత్రి సమయంలో నిద్రించిన సత్తెమ్మ ఉదయం లేచేసరికి చనిపోయింది. అమె పక్కన రక్తపు మరకలు ఉండడం, నగలు మాయం కావడంతో కుటుంబీకులు పోలీసులకు సమాచారం అందించారు. సంఘటనస్థలాన్ని పరిశీలించిన పోలీసులు పోస్టుమార్టం అనంతరం మృతదేహాన్ని కుటుంబ సభ్యులకు అప్పగించి కేసు దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

# రాష్ట్ర మహాసభకు తరలిన సిపిఐ శ్రేణులు

**మిర్యాలగూడ రూరల్, సెప్టెంబర్ 4 ప్రభాతవార్త**



రంగారెడ్డి జిల్లా శంషాబాద్‌లో ప్రారంభమైన సిపిఐ పార్టీ తెలంగాణ రాష్ట్ర 3వ మహాసభలకు అదివారం మిర్యాలగూడ నియోజకవర్గం నుంచి నాయకులు, కార్యకర్తలు ర్యాలీగా తరలివెళ్లారు. ఈ సందర్భంగా సిపిఐ జిల్లా నాయకులు బంటు వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ప్రభుత్వాలు అవలంభిస్తున్న ప్రజా కార్మిక రైతు విద్యావ్యతిరేక విధానాలపై మహాసభలో విస్తృత చర్చ జరుగుతుందన్నారు. సమావేశం తీర్మాణాల మేరకు భవిష్యత్ కార్యాచరణ రూపొందించబడుతుందన్నారు. ర్యాలీలో నాయకులు లింగానాయక్, సయిద్, వరలక్ష్మిలున్నారు.

# కాంగ్రెస్‌తోనే సమగ్రాభివృద్ది

**వార్డు సమస్యల పరిష్కరమే ధ్యేయం..సొంత సొమ్ముతో అభివృద్ది చేస్తా**
**-మిర్యాలగూడ మున్సిపల్ కాంగ్రెస్‌ఫ్లోర్‌లీడర్ బత్తుల లక్ష్మారెడ్డి**

**మిర్యాలగూడ క్రైం, సెప్టెంబర్ 4 ప్రభాతవార్త**



కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తీసుకరావడం ద్వారానే సమగ్రాభివృద్ది జరుగుతుందని మిర్యాలగూడ మున్సిపల్‌ఫ్లోర్‌లీడర్ బత్తుల లక్ష్మారెడ్డి(బిఎల్‌ఆర్) అన్నారు. అదివారం 10వ వార్డుకు చెందిన సిపిఎం నాయకులు నాయిని భాస్కర్‌తో పాటు 50మంది బిఎల్‌ఆర్ సమక్షంలో కాంగ్రెస్‌లో చేరారు. ఈ సందర్భంగా బిఎల్‌ఆర్ మాట్లాడుతూ తాను ప్రాతినిధ్యం వహిస్తున్న నన్న అక్కసుతో రైల్వేస్టేషన్ రోడ్డు మంజూరై ఏడాది అవుతున్నప్పటికీ రోడ్డు నిర్మాణ చేయడం లేదన్నారు. వార్డుల ప్రజలకు అన్ని వేళలా అందుబాటులో ఉంటానన్నారు. త్వరలో రూ.5లక్షల సొంత సొమ్ముతో బైపాస్ నుండి రైల్వేస్టేషన్ వరకు రోడ్డు నిర్మిస్తానని పేర్కొన్నారు. అనంతరం 10 వార్డులో వెయ్యి మంది కార్యకర్తలతో ర్యాలీగా వెళ్లి పార్టీ జెండాను అవిష్కరించారు. ఈ కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు నూకల వేణుగోపాల్‌రెడ్డి, సీనియర్ నాయకులు సంజీవరెడ్డి, రామలింగయ్యయాదవ్, చిలుకూరి బాలు, నాగునాయక్, ఎల్లారెడ్డి, తమ్మడబోయిన అర్జున్, పొదిల శ్రీనివాస్, కౌన్సిలర్లు దేశిడి శేఖర్‌రెడ్డి, రామకృష్ణ, మంత్రాల రుణాల్‌రెడ్డి, రవినాయక్, జాని, చల్లా నాగలక్ష్మి, నాయకులు గుండు నరేందర్, వెంకటేష్, యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు అజారుద్దీన్, సిద్దూనాయక్, జగ్గారెడ్డి, సారెడ్డి శంకర్‌రెడ్డి, సర్పంచులు, ఎంపిటిసిలు, యువజన కాంగ్రెస్, మహిళా కాంగ్రెస్ పార్టీ నాయకులు బిఎల్‌ఆర్ బ్రదర్స్ తదితరులు పాల్గొన్నారు.

# గణనాధునికి సర్పంచ్ పుష్పమ్మ దంపతుల ప్రత్యేక పూజలు

**చిట్యాల రూరల్, సెప్టెంబర్ 4 ప్రభాతవార్త**



గణేష్ నవరాత్రి ఉత్సవాలను పురస్కరించుకుని మండలంలోని గుండ్రాంపల్లి గ్రామంలోని 9వ వార్డులోని సర్పంచ్ నివాసముంటున్న కాలనీవాసులు నెలకొల్పిన గణనాధునికి దంపతులు శనివారం రాత్రి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గణపతి నవరాత్రి ఉత్సవాలను ప్రజలంతా శాంతి, సౌభ్రాతృత్వాలు వెల్లివిరిసేలా ఆనందంతో జరుపుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో రత్నం శంకరయ్య, జలంధర్, రవి, ప్రభాకర్, స్వామి, కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

# జీఎంఆర్ నిర్లక్ష్యంతో పియుపి వంతెన వద్ద మురుగునీరు నిల్వలు

**చిట్యాల రూరల్, సెప్టెంబర్ 4 ప్రభాతవార్త**



జీఎంఆర్ గుత్తేదారు సంస్థ అధికారుల నిర్లక్ష్యంతో వెలిమినేడు గ్రామంలోని జాతీయ రహదారి పక్కన మురుగు కాలువ నిర్మాణం సక్రమంగా చేపట్టకపోవడంతో పబ్లిక్ అండర్‌పాస్ వంతెన వద్ద మురుగు నీరు నిలుస్తుందని, దీంతో ఆ గ్రామ ప్రజలు, వాహనదారులు, పాదచారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, వెంటనే ఈ సమస్యకు శాశ్వత పరిష్కారం చూపాలని డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి మల్లం మహేష్, సిపిఎం మండల కార్యదర్శి ఆరూరి శ్రీనివాస్, ఎంపిటిసిల ఫోరం జిల్లా ఉపాధ్యక్షురాలు దేశబోయిన స్వరూప నర్సింహ డిమాండ్ చేశారు. మండలంలోని వెలిమినేడు గ్రామంలోని జాతీయ రహదారి వెంట అసంపూర్తిగా ఉన్న మురుగు కాలువ నిర్మాణం సంపూర్తిగా చేపట్టాలని డిమాండ్ చేస్తూ ఆదివారం సిపిఎం, డివైఎఫ్ఐ, ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో నిల్వ ఉన్న మురుగు నీటిలో నిలబడి నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మురుగు నీరు రోజులుగా అండర్ పాస్ వంతె వద్ద నిల్వ ఉండడంతో దుర్వాసన వస్తుందని, సమీపంలోని ప్రజలు విష జ్వరాలు, పలు అనారోగ్య సమస్యలతో భాదపడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. గతంలో జీఎంఆర్ అధికారులకు విన్నవించినా కూడా ఈ సమస్యను తాత్కాలికంగా పరిష్కరిస్తున్నారని, కొన్ని రోజుల తరువాత మళ్లీ అదే పరిస్థితతి కొనసాగుతుందని శాశ్వత పరిష్కారం మాత్రం చూపడం లేదని వాపోయారు. ఇప్పటికైనా గుత్తేదారు సంస్థ, అధికారులు, ప్రజాప్రతినిధులు వెంటనే స్పందించి మురికి కాలువకు శాశ్వత పరిష్కారం చూపాలని, లేని పోంలో జాతీయ రహదారి దిగ్బంధనం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం గ్రామ కార్యదర్శి పంది నరేష్, సిపిఎం నాయకులు దేశబోయిన నర్సింహ, ఆరూరి శంభయ్య, గోలి సాయికిరణ్, సంజీవ, విఘ్నేష్, దండు పవన్, ఆరూరి ప్రణీత్, అంతటి ఆదిప్రకాష్, రెడపాక శివ, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

# సిఎం సహాయనిధి పేదల పాలిట వరం

**చిట్యాల, సెప్టెంబర్ 4 ప్రభాతవార్త**



ముఖ్యమంత్రి సహాయనిధి పేదల పాలిటి వరమని నకిరేకల్ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య అన్నారు. మండలంలోని 40 మంది లబ్దిదారులకు మంజూరు అయిన సుమారు రూ. 13 లక్షలు విలువ చేసే చెక్కులను ఆదివారం ఆయన లబ్దిదారులకు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ కోమటిరెడ్డి చిన్న వెంకటరెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ జడల ఆదిమల్లయ్య, టిఆర్‌ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు పొన్నం లక్ష్మయ్య, నాయకులు కొలను వెంకటేష్, ఆవుల ఐలయ్య, ఉప్పల్‌రెడ్డి, కల్లూరి మల్లారెడ్డి, కూరెళ్ల లింగస్వామి, జిట్ట చంద్రకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే

**చిట్యాల, సెప్టెంబర్ 4 ప్రభాతవార్త**



పట్టణంలోని మున్సిపల్ రోడ్డు సంతోష్‌నగర్ కాలనీలో నేతాజి విజయం సంఘం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న 31వ గణేష్ నవరాత్రుల ఉత్సవాల్లో భాగంగా ఆదివారం అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ అన్నదాన కార్యక్రమాన్ని ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య ప్రారంభించారు. అంతకు ముందు ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ కోమటిరెడ్డి చిన్న వెంకటరెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ జడల ఆదిమల్లయ్య, వైస్ చైర్మన్ కూరెళ్ల లింగస్వామి, నేతాజి యువజన సంఘం గౌరవాధ్యక్షుడు గుండెబోయిన సైదులు, ఆవుల ఐలయ్య, జిట్ట చంద్రకాంత్, వాస విద్యాసాగర్, జాల కిష్టయ్య, సత్తమ్మ, జాల సత్యనారాయణ సుమలత దంపతులు అన్నదానం చేశారు. పార్టీ పట్టణ అధ్యక్షుడు పొన్నం లక్ష్మయ్య, సంఘం అధ్యక్షుడు కడారి సత్యనారాయణ, కొత్తపల్లి నరసింహ, కొత్తపల్లి నవీన్, గురిజా యాదగిరి, రాధారపు గిరి, కొత్తపల్లి యాదయ్య, ఎడ్ల మురళి, కొల్లోజు శ్రీకాంత్, నామని శ్రీను, కొత్తపల్లి శ్రీను, శిరబోయిన కృష్ణ, నారగోని శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు. అదే విధంగా స్థానిక ఇందిరా నగర్ గణేష్ ఉత్సవాల్లో భాగంగా చిత్రగంటి ఉపేందర్ జ్ఞాపకార్థం ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా నకిరేకల్ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య విచ్చేసి అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్, మార్కెట్ కమిటీ చైర్మన్, కౌన్సిలర్లు, ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు, భక్తులు, కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

## గుంతల ప్రయాణం ప్రమాదకరం

**చిట్యాల రూరల్, సెప్టెంబర్ 4 ప్రభాతవార్త**



మండల పరిధిలోని చిన్నకాపర్తి - పిట్టంపల్లి గ్రామాల మధ్యలో మట్టి రహదారి చిన్నపాటి వర్షానికే పూర్తిగా బురదమయంగా, గుంతలు పడి ప్రమాదకరంగా మారింది. ఈ రోడ్డు గుంతలమయంగా మారి ఏళ్లు గడుస్తున్నా అధికారులు పట్టించుకోవడం లేదని ప్రజలు వాపోతున్నారు. అడుగు లోతు గుంతల్లో నీరు నిలిచి అవి కనిపించక వాహనాలు అదుపు తప్పి ప్రమాదాలకు లోనవుతున్నారు. మూడు కిలోమీటర్ల దూరమే ఉన్నా గమ్యం చేరడానికి దాదాపు పావుగంట సమయం పడుతుందని ప్రయాణీకులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అధికారులు, ప్రజాప్రతినిధులు వెంటనే స్పందించి అధ్వాన్నంగా మారిన ఈ రహదారిని బిటి రోడ్డుగా మార్చాలని ఆయా గ్రామాల ప్రజలు, వాహనదారులు కోరుతున్నారు.

## సిపిఐ రాష్ట్ర మహాసభలకు తరలిన నాయకులు

**చిట్యాల రూరల్, సెప్టెంబర్ 4 ప్రభాతవార్త**



రంగారెడ్డి జిల్లా శంషాబాద్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రాంగణంలో ఆదివారం జరిగిన సిపిఐ తెలంగాణ రాష్ట్ర మూడవ మహాసభల బహిరంగ సభకు మండలంలోని గుండ్రాంపల్లి గ్రామానికి చెందిన సిపిఐ నాయకులు, కార్యకర్తలు తరలివెళ్లారు. బహిరంగ సభకు ముందుగా పార్టీ నాయకులు, కార్యకర్తలు నిర్వహించిన ప్రదర్శనలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో గీత పనివారల సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి బొడిగె సైదులు గౌడ్, సీనియర్ నాయకులు బొడిగె బక్కశెట్టి, జిల్లా లక్ష్మయ్య, సిపిఐ మండల సహాయ కార్యదర్శి జిల్లా సత్యం, వ్యకాస నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి దుబ్బ విఘ్నేశ్వర్, జిల్లా యాదయ్య, గోపగోని కిరణ్‌కుమార్, సీమ వెంకటేశం, గోపగోని శేఖర్, బేదరకోట సైదులు తదితరులు పాల్గొన్నారు.

## రాజగోపాల్‌రెడ్డి సమక్షంలో బిజెపిలో చేరికలు

**మునుగోడు, సెప్టెంబర్ 4 ప్రభాతవార్త**

తాజా మాజీ ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి ఆధ్వర్యంలో ఆదివారం మండల పరిధిలోని పలివెల గ్రామపంచాయితీలోని మూడుపుగూడెంకు చెందిన వివిధ పార్టీలకు చెందిన నాయకులు బిజెపిలో చేరారు. పార్టీలో చేరిన వారికి రాజగోపాల్‌రెడ్డి పార్టీ కండువాలను కప్పి ఆహ్వానించారు. పార్టీలో చేరిన వారిలో ముడుపు ముత్యంరెడ్డి, అనంతరెడ్డి, ఉపేందర్‌రెడ్డి, కృష్ణారెడ్డి, భిక్షంరెడ్డి, శ్రీనివాసరెడ్డి ఉన్నారు.

## పెరుమాళ్ల ప్రమోద్‌కుమార్‌ను పరామర్శించిన కాంగ్రెస్ నాయకులు

**మునుగోడు, సెప్టెంబర్ 4 ప్రభాతవార్త**



మునుగోడు మండల కేంద్రానికి చెందిన న్యూస్ ఛానెల్ జర్నలిస్టు పెరుమాళ్ల ప్రమోద్‌కుమార్‌ను ఆదివారం రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు చెరుకు సుధాకర్, పల్లె రవికుమార్, టిజెఎస్ రాష్ట్ర అధికార ప్రతినిధి పల్లె వినయ్‌కుమార్‌లు పరామర్శించారు. ప్రమోద్ ఇటీవల అనారోగ్యంతో భాదపడుతూ హాస్పిటల్‌లో చికిత్స పొంది ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటున్న క్రమంలో విషయాన్ని తెలుసుకున్న వారు ఇంటికి వెళ్లి కలిసి పరామర్శించారు. ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. త్వరగా కోలుకోవడానికి తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి డాక్టర్ చెరుకు సుధాకర్ పలు సూచనలు చేసి ధైర్యం చెప్పారు. ఈ కార్యక్రమంలో ఐతగోని గణేష్‌గౌడ్, కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## మంత్రి గంగుల కమలాకర్‌ను కలిసిన మాజీ ఎంపి బూర

**మునుగోడు, సెప్టెంబర్ 4 ప్రభాతవార్త**



రాష్ట్రంలో నూతనంగా బిసి మహిళా కళాశాలలను ఏర్పాటు చేస్తున్న సందర్భంగా ముఖ్యమంత్రి కెసిఆర్, మంత్రి గంగుల కమలాకర్‌ను ఆదివారం భువనగిరి మాజీ ఎంపి బూర నర్సయ్యగౌడ్ కలిసి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా మునుగోడు నియోజకవర్గానికి ఒక బిసి మహిళా కళాశాలను మంజూరు చేయాలని సిఎం కెసిఆర్, మంత్రి కమలాకర్‌లకు విజ్ఞప్తి చేశారు.

## ఉద్యమకారుల సంక్షేమ బోర్డును ఏర్పాటు చేయాలి

**మునుగోడు, సెప్టెంబర్ 4 ప్రభాతవార్త**



కొట్లాడి తెచ్చుకున్న తెలంగాణలో తెలంగాణ ఉద్యమకారుల సం క్షేమ బోర్డును ఏర్పాటు చేయాలని జర్నలిస్టుల ఫోరం రాష్ట్ర అధ్యక్షుడు పల్లె రవికుమార్ డిమాండ్ చేశారు. తెలంగాణ ఉద్యమకారుల ఫోరం ఆధ్వర్యంలో సమావేశాన్ని ఆదివారం మండలంలోని కొంపల్లి గ్రామంలో నిర్వహించారు. ఫోరం రాష్ట్ర అధ్యక్షుడు చీమ శ్రీనివాస్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా పాల్గొన్న ఆయన మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమకారుల సంక్షేమ బోర్డును ఏర్పాటు చేయాలని, ఉద్యమకారులకు పెన్షన్లు, ఆరోగ్య కార్డులు, బస్‌పాస్‌లను అందజేయాలని, ఉపాధికి సబ్సిడీపై రుణాలు అందించాలని కోరారు. ఉద్యమకారుల సమస్యల పరిష్కారమే ప్రత్యేక ఎజెండాగా ఫోరం ఆధ ్వర్యంలో రాష్ట్ర వ్యాప్తంగా కార్యక్రమాలను విస్తృతం చేయాలన్నారు. ఉద్యమకారులకు 300 గజాల చొప్పున ఇంటి స్థలాలు ఇవ్వాలని, అన్ని రాజకీయ పార్టీలు ఉద్యమకారుల డిక్లరేషన్ ప్రకటించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఓయు ప్రొఫెసర్లు రమేష్‌రెడ్డి, షోయబుల్లా, జనరల్ సెక్రటరీ సురేందర్‌రెడ్డి, టిజెఎస్ అధికార ప్రతినిధి పల్లె వినయ్‌కుమార్, డాక్టర్ టిఎన్‌చారి, పోగుల ప్రకాష్, అశోక్‌రెడ్డి, ఎంఎస్‌గౌడ్, సురేష్, నరేందర్, ముచ్చపోతుల నర్సింహ, మాల్గ యాదయ్య, జీడిమెట్ల రవీందర్, గుర్రాల పరమేష్, వల్కి వెంకన్న, అద్దంకి రామలింగయ్య, వెంకటేశంగౌడ్, ఇంద్రకుమార్, పల్లె నర్సింహగౌడ్, నరేందర్‌గౌడ్, కారింగుల ఉమ, మధు, వివిధ మండలాల ఉద్యమకారులు తదితరులు పాల్గొన్నారు.

## నిరుపేదలకు సేవ చేయడమే ఎన్ఆర్ఎఫ్ లక్ష్యం

**నాంపల్లి, సెప్టెంబర్ 4 ప్రభాతవార్త**

ఎన్ఆర్ఎఫ్ స్వచ్ఛంధ సంస్థ నూతనంగా ఏర్పాటు చేయడానికి ప్రధాన కారణం తెలంగాణ వ్యాప్తంగా అట్టడుగు వర్గాలకు చెందిన నిరుపేదలకు న్యాయం అందించడం, జనాభాలో సగబాగమైన మహిళలు, బాలికలు అత్యాచారాలకు గురై దిక్కుతోచని వారికి తగిన సహాయ సహకారాలు అందించి అన్ని విధాల ఆదుకుంటామని నక్క రవీంద్ర ఫౌండేషన్ చైర్మన్ ఎన్. రవీంద్ర పేర్కొన్నారు. టీం సభ్యులతో కలిసి మండల కేంద్రంలోని వీరబ్రహ్మేంద్రస్వామి ఆలయంలో పూజా కార్యక్రమాలు నిర్వహించి స్థానిక చౌరస్తాలో గల భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి అంగడి బజారులో గల తెలంగాణ తల్లి విగ్రహానికి పూలమాల వేసిన అనంతరం స్థానికంగా విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ఎన్ఆర్ఎఫ్ స్వచ్ఛంధ సంస్థ కులమతాలకతీతంగా, రాజకీయ పార్టీలకు సంబంధం లేకుండా సమాజంలో జరుగుతున్న అవినీతి, అక్రమాలకు వ్యతిరేకంగా సమాజసేవ ధ్యేయంగా విద్యార్థులకు, రైతులకు, నిరుపేదలకు జరుగుతున్న అన్యాయాలపై గళమెత్తి ప్రతి నిత్యం వారికి అండగా ఉండి పనిచేస్తుందని వెల్లడించారు. ఢిల్లీకి రాజైనా తల్లికి బిడ్డే అనే ఉద్దేశ్యంతో స్వచ్ఛంధ సంస్థను ప్రారంభించిన అనంతరం స్వగ్రామమైన మండల కేంద్రానికి వచ్చి తన టీంతో చేరుకుని కార్యక్రమం నిర్వహిస్తున్నందుకు సంతోషంగా ఉందన్నారు. సమాజంలో జరిగే అవినీతి అక్రమాలపై ప్రజలకు అండగా ఉంటూ పోరాటం చేస్తున్న మీడియా మిత్రులకు ఆయన ధన్యవాదాలు తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా న్యాయసదస్సులను నిర్వహించి అందరికీ న్యాయం అందే విధంగా స్వచ్ఛంధ సంస్థ టీం సభ్యులు ఎల్లవేళలా కంటికి రెప్పలా కాపాడుతారని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పల్లె దయాకర్‌రెడ్డి, రోజారాణి, పోలోజు పెద్దచారి, బిరుడోజు సుదర్శనచారి, గున్‌రెడ్డి రామ్‌రెడ్డి, చలమల్ల యాదవరెడ్డి, గుర్రం జగన్నాధం, పెద్దిరెడ్డి కృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి ఒక్కరు దైవ చింతన కలిగివుండాలి కట్టంగూర్ జడ్పీటిసి తరాల బలరామ్

**కట్టంగూర్, సెప్టెంబర్ 4 ప్రభాతవార్త**



ప్రతి ఒక్కరు దైవ చింతనను కలిగివుండాలని జడ్పీటిసి తరాల బలరామ్ పేర్కొన్నారు. ఆదివారం మండలకేంద్రంలోని గాంధీనగర్,రాంనగర్‌లలో గణేష్ విగ్రహాల విగ్రహాల ఎదుట ప్రత్యేక పూజలు నిర్వహించి అనంతరం జరిగిన అన్నదాన కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈసందర్భంగా జడ్పీటిసి బలరామ్ మాట్లాడుతూ విఘ్నేశ్వరుని ఆశీర్వచనలతో మండలమంతా సుబిక్షంగా ఉండాలని ఆ విఘ్నేశ్వరున్ని వేడుకున్నారు. దైవచింతనతో మానసిక ప్రశాంతత లభిస్తుందని, దేవాలయాల అభివృద్ధికి టిఆర్ఎస్ ప్రభుత్వం ఎంతగానో కృషి చేస్తుందన్నారు. గత ఎనిమిదేళ్లుగా తెలంగాణ ప్రభుత్వంలో ప్రజలకు సంక్షేమ అభివృద్ధి ఫలాలను అందజేస్తుందన్నారు. ఈసారికూడా నిర్విఘ్నంగా ప్రభుత్వ పథకాలు అన్ని అంది, ప్రభుత్వ పథకాలను ఎలాంటి ఆటంకాలు లేకుండా కొనసాగాలని భగవంతున్ని కోరారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ మండలపార్టీ అధ్యక్షులు ఊట్కూరి ఏడుకొండలు, ఉపసర్పంచి అంతటి శ్రీను, వార్డుసభ్యులు రెడ్డిపల్లి మనోహర్,బొల్లెద్దు యాదయ్య, కళ్లెం హుస్సేన్, అంతటి నగేష్, గోగు బాలసైదులు, అంతటి గణేష్ తదితరులు పాల్గొన్నారు.

## నకిరేకల్‌లో పూర్వవిద్యార్థుల సమ్మేళనం

**నకిరేకల్, సెప్టెంబర్ 4 ప్రభాతవార్త**



నకిరేకల్ పట్టణంలో పూర్వ విద్యార్థుల సమ్మేళన కార్యక్రమాన్ని ఆదివారం ఘనంగా నిర్వహించారు. 1989-1990 బ్యాచ్ వారు పూర్వ విద్యార్థుల సమ్మేళన నకిరేకల్ జడ్పీహెచ్ఎస్ హైస్కూల్లో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గుర్తు తెచ్చుకొని ఒకరినొకరు ఆప్యాయంగా పలకరించుకున్నారు. వివిధ హోదాలో ఉన్నవారు జ్ఞాపకాలని గుర్తుచేసుకొని సందడి చేశారు. కార్యక్రమంలో సయ్యద్ మోహన్,గుణగంటి బాలుగౌడ్, ఎండి.మోహిత్,శంకరాచారి, పోతుల యాదగిరి, నడికుడి వెంకటేశ్వర్లు, రాచకొండ వెంకన్న, సయ్యద్‌యాసిన్, కేరాధా కుమార్, హరి,కుసుమ పండరినాథ్ తదితరులు పాల్గొన్నారు.

## మునుగోడులో ఎగిరేది గులాబీ జెండాయే

**రాజ్యసభ సభ్యులు బడుగుల లింగయ్యయాదవ్**

**కొండమల్లేపల్లి, సెప్టెంబర్ 4 ప్రభాతవార్త**



సబ్బండ వర్గాల సంక్షేమమే సీఎం కేసీఆర్ లక్ష్యమని రాజ్యసభ సభ్యులు బడుగుల లింగయ్యయాదవ్ పేర్కొన్నారు. ఆదివారం మండల కేంద్రంలోని పాలశీతలకరణ కేంద్రంలో విలేకరులతో సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు తెలంగాణ రాష్ట్రంలో టీఆర్ఎస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత అన్ని వర్గాలకు మేలు జరుగుతుందని ముఖ్యంగా రైతులకు, మహిళలకు, యువకులకు, ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలకు అన్ని వర్గాలకు కాపాడుతున్నటువంటి వ్యక్తి సీఎం కేసీఆర్ అని అన్నారు. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా టీఆర్ఎస్ పార్టీల లక్షల పార్టీ సభ్యత్వాలు ఉన్నాయని అందుకని టీఆర్ఎస్ పార్టీ సభ్యులను గౌరవించాలనే సీఎం కేసీఆర్ పిలుపు మేరకు వనమహోత్సవ కార్యక్రమాలు చేసి పార్టీ కార్యకర్తల యోగక్షేమాలు అడిగి తెలుసుకుని ముందుకు పొమ్మని ఇలాంటి కార్యక్రమాలు చేపట్టడం మంచిదన్నారు. టీఆర్ఎస్ పార్టీలో ఉంటూ పార్టీ జెండా మోసి పార్టీ కోసం కష్టపడి పనిచేసే వారికి నుంచి గుర్తింపు ఇచ్చిన నాయకుడు సీఎం కెసిఆర్ అన్నారు. దళితతబంధు ప్రతి నియోజకవర్గంలో 1,000 మందికి అవ్వాలని, అందులో భాగంగా వెంటనే మొదటగా 500 మందికి ప్రతి నియోజకవర్గం నుండి అందజేసేందుకు ప్రణాళిక సిద్ధం చేయాలని చెప్పడం సంతోషించదగ్గ విషయమని అన్నారు. రాష్ట్రంలో 1 లక్ష 77 వేల మందికి దళితబంధుతో జరుతుందని మొదటి దశలో ఒక వేల మందికి ఎంపిక చేయాలని చెప్పడం చాల గొప్ప విషయమన్నారు. ప్రశాంతంగా ఉన్న మునుగోడు ప్రాంతంలో మళ్లీ ఎన్నికలు రావడానికి బీజేపి కుటిల రాజకీయాలు చేయడం వల్లనే ఎన్నికలు వస్తున్నాయని మునుగోడు ప్రజలు రాజగోపాల్‌రెడ్డికి బుద్ధి చెప్పే రోజులు దగ్గర్లోనే ఉన్నాయని, రాబోయే రోజుల్లో సీఎం కేసీఆర్ నాయకత్వంలో తిరుగులేదని తెలంగాణలో ఇప్పుడు అసెంబ్లీ ఎన్నికలు జరిగిన సీట్లు తగ్గకుండా సాధించి మళ్లీ అధికారంలో టీఆర్ఎస్ ప్రభుత్వం వస్తుందన్నారు. మునుగోడులో జరగబోయే ఉప ఎన్నికల్లో గులాబీ జెండా ఎగరడం ఖాయమన్నారు. దేవరకొండ నియోజకవర్గంలో ఎమ్మెల్యే రవీంద్రకుమార్ సారధ్యంలోనే రోడ్డు, సాగునీరు, తాగునీరు అన్నిరంగాల్లో అభివృద్ధి చెందుతుందని రవీంద్రకుమార్ నాయకత్వంలో టీఆర్ఎస్ పార్టీ ఐలోసీతం అవుతుందన్నారు. ఈ కార్యక్రమంలో మండలపార్టీ అధ్యక్షులు రమావత్ దస్రూనాయక్, మండల సర్పంచుల ఫోరం అధ్యక్షులు కుంభం శ్రీనివాస్‌గౌడ్, మాజీ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ ముచ్చర్ల ఏడుకొండల్, పట్టణ పార్టీ అధ్యక్షులు ఎలిమినేటి సాయి, ఉప సర్పంచ్ గంధం సురేష్, వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

## ప్రతి ఒక్కరు భక్తి భావంతో వెలుగొందాలి

**- ఎమ్మెల్యే రమావత్ రవీంద్రకుమార్**

**చింతపల్లి సెప్టెంబర్ 04 ప్రభాతవార్త**



చింతపల్లి మండలపరిధిలోని ప్రశాంతపురితండాలో దేవరకొండ ఎమ్మెల్యే రమావత్ రవీంద్రకుమార్, టిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు కంకణాల వెంకటరెడ్డిలు ఆదివారం గణపతి నవరాత్రి ఉత్సవాల సందర్భంగా ప్రశాంతపురి గ్రామంలో ఏర్పాటు చేసిన గణేష్ మండపం వద్ద ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాటా ్లడుతూ గణపతి నవరాత్రి ఉత్సవాలను ప్రజలంతా శాంతి సౌభ్రాతృత్వాలు వెల్లివిరిసేలా ఆనందంతో జరుపుకోవాలని ఆకాంక్షించారు. నిమజ్జనం సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు పాల్పడకుండా ప్రశాంతవాతావరణంలో వేడుకలు జరుపుకోవాలన్నారు. ఎవరెన్ని ఆటంకాలు సృష్టించినా వాటిని వినాయకుని దీవెనలతో అధిగమిస్తూ సకల జనుల సంక్షేమమే లక్ష్యంగా ముఖ్యమంత్రి కెసిఆర్ ప్రభుత్వం అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలతో రాష్ట్ర అభివృద్ధికి కృషి చేస్తున్నారన్నారు. రాష్ట్రంలో ముఖ్యమంత్రి కెసిఆర్ తలపెట్టే పలు కార్యాలు నిర్విఘ్నంగా కొనసాగేలా సుఖ సంతోషాలతో జీవించేలా ప్రజలందరికీ ఆ ఏకదంతుని ఆశీస్సులు అందించాలని వారు ప్రార్థించారు. ఈ కార్య క్రమంలో స్థానిక సర్పంచ్ కేతావత్ బంగారి జగన్, ఎంపిటిసి శ్వేత శ్రీశైలంగౌడ్, ఉప సర్పంచ్ ప్రేమలత పరమేష్, లలితి, టిఆర్ఎస్ గిరిజన సంఘం నాయకులు కేతావత్ శ్రీనునాయక్, పాండునాయక్, సుజాత, కౌసల్య, రమేష్‌నాయక్, అచ్చునాయక్, సేవ్యానాయక్, శ్రీను, మేగ్యా, నర్సింహ, గోవిందు, మాజ్యా, పవన్ తదితరులు పాల్గొన్నారు.

## చిన్నారులను ఆశీర్వదించిన ఎమ్మెల్యే రవీంద్రకుమార్, కెవిఆర్,

**చింతపల్లి సెప్టెంబర్ 04 ప్రభాతవార్త**



చింతపల్లి మండలపరిధిలోని నసర్లపల్లి గ్రామంలో టిఆర్ఎస్ పార్టీ నాయకులు మేకల వెంకటయ్య మనువడు డోలాహరోణ కార్యక్రమానికి దేవరకొండ ఎమ్మెల్యే రమావత్ రవీంద్రకుమార్, రాష్ట్ర నాయకులు కంకణాల వెంకటరెడ్డిలు చిన్నారి ఆయాన్ష్‌తేజను ఆశీర ్వదించారు. ఈ కార్యక్రమంలో మేకల శ్రీనివాస్, జె.యాదయ్య, జె.కృష్ణ, ఎస్.శంకరయ్య, బాలాజీనాయక్, పంబలి వెంకటయ్య, పరమేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా నృసింహుని నిత్య కళ్యాణం

**మఠంపల్లి సెప్టెంబర్ 04 ప్రభాతవార్త**



ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన మట్టపల్లి లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో స్వామివారి నిత్యకళ్యాణం కోవిడ్ నిబంధనలు పాటిస్తూ ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆదివారం ఆలయంలో ప్రత్యేక పూజలు, అర్చనలు జరిగాయి. కళా ్యణాన్ని తిలకించేందుకు వివిధ ప్రాంతాలనుండి భక్తులు పెద్ద సంఖ్యలో హాజరై ప్రత్యేక పూజలు నిర్వహి ంచి స్వామివారి కళ్యాణంను తిలకించి తరించారు. అర్చకులు స్వామివారి కళ్యాణాన్ని శాస్త్రోక్తంగా నిర్వహించిన అ నంతరం తీర్థప్రసాద వినియోగం తదితర కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ అనువంశిక ధర్మకర్తలు చెన్నూరు మట్టపల్లిరావు, విజయ్‌కుమార్, ఈవో సిరికొండ నవీన్, అర ్చకులు, భక్తులు పాల్గొన్నారు.

## పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

**చింతలపాలెం సెప్టెంబర్ 04 ప్రభాతవార్త**




మండలపరిధిలోని దొండపాడు గ్రామంలో గల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల వెంకటనర్సింహాపురం 1982-83 బ్యాచ్‌కు చెందని 10వ తరగతి విద్యార్థుల అపూర్వ సమ్మేళనం కార్యక్రమంలో ఆదివారం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ, ప్రైవేట్ రంగాలలో స్థిరపడిన వారు ఆదివారం పాఠశాల ఆవరణలో ఒకేచోట కలుసుకొని ఆనాటిపాత జ్ఞాపకాలను నెమరువేసుకున్నారు. నాటి గురువులను ఘనంగా సత్కరించారు. అనంతరం సహపంక్తి భోజనం చేసి గ్రూప్‌పొటోలు దిగారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ చదువు నేర్పిన గురువులను మరిచిపోకుండా గౌరవించడం విద్యార్థి గుర్తుంచుకోవాలసిన బాధ్యత అన్నారు. ఈ కార్యక్రమలో మోహన్‌రెడ్డి, కోటిరెడ్డి, వెంకట రంగారెడ్డి, రామకృష్ణ, గురవారెడ్డి, 1982-83 పదవ తరగతికి చెందిన విదా ్యర్థులు పాలొ ్గని విజయవంతం చేశారు.

## మునుగోడు ప్రజల ఆకాంక్షలు నెరవేర్చడమే నా లక్ష్యం

**ఆత్మగౌరవం కోసం తెచ్చుకున్న తెలంగాణ కుటుంబ పాలన అయింది**

**రాజకీయాల్లోకి రాక ముందు చిల్లర దొంగ రేవంత్‌రెడ్డి**

**సోనియా గాంధీని బలిదేవతతో పోల్చిన వ్యక్తి**

**ఇది రాజగోపాల్‌రెడ్డి విజయం కాదు మునుగోడు ప్రజల విజయం**

**నన్ను కొనే శక్తి ప్రపంచంలోనే లేదు**

**మునుగోడు, సెప్టెంబర్ 4 ప్రభాతవార్త**

నాకు పదవులు ముఖ్యం కాదని, నన్ను నమ్ముకున్న మునుగోడు ప్రజల ఆకాంక్షలు నెరవేర్చడమే తన లక్ష్యమని, ఆత్మగౌరవం తెచ్చుకున్న తెలంగాణ కుటుంబ పాలన అయిందని మాజీ ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి అన్నారు. ఆదివారం గట్టుప్పల్ మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన బిజెపి కార్యకర్తల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ రాజకీయాల్లోకి రాక ముందు రేవంత్‌రెడ్డి చిల్లర దొంగ అని, సోనియా గాంధీని బలిదేవతతో పోల్చాడని విరుచుకుపడ్డాడు. మునుగోడు ప్రజల ఆకాంక్షలు నెరవేర్చడమే లక్ష్యంగా రాజకీయాల్లో కొనసాగుతున్నట్లు తెలిపారు. సిరిసిల్ల, గజ్వేల్, సిద్ధిపేట అభివృద్ధి చేసుకోవడానికి నిధులు ఉంటాయని, మునుగోడు అభివృద్ధి కోసం నిధులు ఇవ్వడానికి చేతులు రావడం లేదా అని ప్రశ్నించారు. నియోజకవర్గంలోని సమస్యలపై వందలసార్లు అసెంబ్లీలో మాట్లాడినా ఎప్పుడైనా నిధులు వచ్చాయా అని, నా రాజీనామాతోనే గట్టుప్పల్ నూతన మండలంగా ఏర్పడిందని, నియోజకవర్గాన్ని అభివృద్ధి చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం నిధులు కేటాయించేందుకు కసరత్తు మొదలుపెట్టి వివిధ అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం చుడుతుందన్నారు. ఇది కేవలం ప్రజల విజయమన్నారు. తెలంగాణలో ప్రశ్నించే గొంతు లేకుండా చేశాడని, 1000 మంది విద్యార్థుల త్యాగంతో తెలంగాణ వచ్చిందని, నిధులు, నీళ్లు, నియామకాల పేరిట కొట్లాడి తెచ్చుకున్న తెలంగాణ కల్వకుంట్ల కుటుంబం చేతిలో బంధీ అయిందన్నారు. సమస్యలు చెప్పుకుందామంటే అపాయింట్‌మెంట్ ఇవ్వలేదని, ఓటేసి గెలిపించిన ప్రజలకు న్యాయం చేసేందుకు, కుటుంబ పాలనను అంతమొందించేందుకు రాజీనామా చేశానని, అమ్ముడు పోయానని తప్పుడు ప్రచారం చేస్తున్నారన్నారు. మునుగోడు ప్రజల తీర్పు కోసం ప్రపంచమంతా ఎదురు చూస్తుందని, ఇది ఎన్నిక కాదని ధర్మయుద్ధం, యజ్ఞమని తెలిపారు. డబ్బులు ఇచ్చి టిపిసిసి చైర్మన్ పదవి తెచ్చుకున్నాడు, ఓటుకు నోటు కేసులో జైలుకు వెళ్లి వచ్చిన వ్యక్తి తనను అమ్ముడుపోయానని తప్పుడు ఆరోపణలు చేస్తున్నాడని, తనను కొనే శక్తి ప్రపంచంలోనే లేదన్నారు. 2009 సంవత్సరానికి ముందు కెసిఆర్, రేవంత్‌రెడ్డి, జగదీష్‌రెడ్డిల ఆస్తి ఎంత, ఇప్పుడు ఎంతో చర్చకు సిద్ధమా అని, ఏ గుడికి వస్తారో ప్రమాణం చేద్దామని సవాలు విసిరారు. నేను అమ్ముడుపోయానని నిరూపించాలని సవాల్ విసిరారు. ఈ సందర్భంగా గట్టుప్పల్ మాజీ సర్పంచ్ నామని జగన్నాధం ఆధ్వర్యంలో వివిధ పార్టీలకు చెందిన పలువురు బిజెపిలో చేరారు. ఈ సందర్భంగా వారికి రాజగోపాల్‌రెడ్డి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఇండియన్‌పాలిటి:

**రాజ్యాంగ ప్రవేశిక:**

ప్రవేశిక రాజ్యాంగానికి ఉపోద్ఘాతం, పీఠిక, మాతృక వంటిది.

భారత రాజ్యాంగం ప్రవేశికతో ప్రారంభమవుతుంది.

1946, డిసెంబరు 13న రాజ్యాంగ పరిషత్‌లో జవహర్‌లాల్‌నెహ్రూ ప్రవేశపెట్టిన లక్ష్యాలు ఆశయాల తీర్మానం ప్రవేశికకు మూలాధారం.

భారతదేశ సామాజిక, ఆర్థిక, రాజకీయ, సాంస్కృతిక పునాదులను ఆధారం చేసుకుని, భవిష్యత్తులో మన రాజ్యాంగం సాధించాల్సిన లక్ష్యాలు, ఆశయాలను రాజ్యాంగ నిర్మాతలు భారత రాజ్యాంగ పీఠికలో పొందుపరిచారు.

**ప్రవేశికకు ప్రేరణ:**

**అమెరికా రాజ్యాంగం:**

రాజ్యాంగ ప్రవేశికను అమెరికా నుంచి గ్రహించారు.. అమెరికా రాజ్యాంగం కూడా ప్రవేశికతోనే మొదలవుతుంది.

ఫ్రెంచి విప్లవం: ప్రవేశికకు మూలాధారమైన స్వేచ్ఛ, సమానత్వం, సౌభ్రాతృత్వం, న్యాయం అనే భావనలను ఫ్రెంచి విప్లవం నుంచి తీసుకోవడం జరిగింది.

రష్యా విప్లవం: సాంఘిక, ఆర్థిక, రాజకీయ న్యాయం అనే ఆదర్శాలను రష్యా విప్లవం నుంచి సంగ్రహించాం.

లక్ష్యాల తీర్మానం: జవహర్‌లాల్ నెహ్రూ అందించిన చారిత్రక లక్ష్యాల, ఆశయాల తీర్మానం రాజ్యాంగ రూపకర్తల ప్రవేశికను రూపొందించడంలో దిక్సూచిలా పనిచేసింది.

**ప్రవేశిక:**

భారతదేశ ప్రజలమైన మేము భారతదేశాన్ని సర్వసత్తాక, సామ్యవాద, లౌకిక, ప్రజాస్వామ్య, గణతంత్ర రాజ్యంగా నిర్మించుకోవడానికి పౌరులందరికీ

-సాంఘిక, ఆర్థిక, రాజకీయ న్యాయాన్ని

-ఆలోచన, భావప్రకటన, విశ్వాసం, ధర్మం ఆరాధనల్లో స్వాతంత్ర్యాన్ని చేకూర్చడానికి,

-వారందరిలో వ్యక్తి గౌరవాన్ని, జాతి ఐక్యతను, అఖండతను సంరక్షిస్తూ సౌభ్రాతృత్వాన్ని పెంపొందించడానికి సత్యనిష్ఠపూర్వకంగా తీర్మానించుకుని 26, నవంబరు 1949న మన రాజ్యాంగ పరిషత్తులో పరిగ్రహించి, శాసనంగా రూపొందించుక్ను ఈ రాజ్యాంగాన్ని మాకు మేము సమర్పించుకుంటున్నాం..

**ప్రవేశిక అర్థవివరణ:**

భారత రాజ్యాం ప్రవేశికను నాలుగు విభాగాలుగా విభజించి అధ్యయనం చేయవచ్చు.

1. అధికారానికి మూలం: భారత ప్రజలమైన మేము చిత్తశుద్ధితో ఈ రాజ్యాంగాన్ని రూపొందించి, అంగీకరించి, చట్టరూపంగా మాకు మేము సమర్పించుకుంటున్నాం. దీని ప్రకారం భారత రాజ్యాంగం ప్రజలకు బాధ్యత వహించే వ్యవస్థను రూపొందించింది. అన్ని ప్రభుత్వ వ్యవస్థల అధికారానికి మూలం ప్రజలు.

2. ప్రభుత్వ స్వరూపం: సార్వభౌమ, సామ్యవాద, లౌకిక, ప్రజాస్వామ్య, గణతంత్రగా పేర్కొన్నారు.

**సార్వభౌమాధికారం:**

భారతదేశం 1947, ఆగస్టు 15న సర్వస్వతంత్ర దేశంగా అవతరించింది. దీని ప్రకారం మన దేశ అంతరంగిక వ్యవహారాల్లో ఇతర దేశాలు జోక్యం చేసుకోకూడదు. ప్రపంచ దేశాలతో స్నేహం, శాంతి, విశ్వమానవ సౌభ్రాతృత్వం కోసం ఐక్యరాజ్యసమితిలో మనం సభ్యత్వం తీసుకున్నాం. అంతర్జాతీయ సంస్థల్లో భారతదేశం సభ్యత్వం తీసుకున్నప్పటికీ భారతదేశ సార్వభౌమత్వానికి ఎలాంటి ఆటంకం ఉండదు.

**సామ్యవాదం:**

1955లో ఆవడి జాతీయ కాంగ్రెస్ సమావేశంలో సామ్యవాద తరహా ప్రజాస్వామ్యం తమ లక్ష్యం అని మన తొలి ప్రధాన మంత్రి జవహర్‌లాల్ నెహ్రూ ప్రకటించారు. ఇందిరాగాంధీ ప్రభుత్వం 1976లో 42వ రాజ్యాంగ సవరణ చట్టం ద్వారా ప్రవేశికను సవరించి సామ్యవాద అనే పదాన్ని రాజ్యాంగానికి చేర్చింది. దీనిని సోవియేట్ యూనియన్ నుంచి తీసుకున్నారు. సామ్యవాదం అంటే ఆర్థిక న్యాయాన్ని, సమానత్వాన్ని సాధించి, వనరులను సామాజిక ప్రయోజనాలకు వినియోగించడం.

1982లో సుప్రీంకోర్టు డి.ఎస్.నకార వర్సెస్ యూనియన్ ఆఫ్ ఇండియా కేసులో తీర్పుచెబుతూ, ఆర్థిక, సాంఘీక, జీవన ప్రమాణాల అసమానతలను రూపుమాపడం, కార్మికుందరికీ పుట్టినప్పటి నుంచి చనిపోయేంత వరకు సరైన జీవన ప్రమాణాన్ని సమకూర్చడమే సామ్యవాద లక్ష్యం.

లౌకిక:

ఇందిరాగాంధీ ప్రభుత్వం 1976లో 42వ రాజ్యాంగ సరవణ చట్టం ద్వారా లౌకిక అనే పదాన్ని రాజ్యాంగానికి చేర్చింది. ప్రభుత్వ వ్యవహారాల్లో మత ప్రమేయం లేని రాజ్యాంన్ని లౌకిక రాజ్యం అంటారు. దీని ప్రకారం రాజ్యానికి అధికార మతం అంటూ ఉండదు. మత వ్యవహారాల్లో రాజ్యం తటస్థంగా ఉంటుంది. ప్రభుత్వ విద్యాలయాలు, ప్రభుత్వ ధనసహాయం పొందే విద్యాలయాల్లో మతబోధన నిషేధం. మనదేశం అనాదికాలం నుంచి మత సామరస్యాన్ని అనుసరిస్తుంది. భారతదేశం బౌద్ధ, జైన మతాలకు పుట్టినిల్లు. విభిన్న మతాలు మనదేశంలో ఉన్నాయి.

ఎస్.ఆర్. బొమ్మై కేసులో సుప్రీంకోర్టు తీర్పునిస్తూ లౌకికతత్వం అనేది భారత రాజ్యాంగ మౌలిక లక్షణమని పేర్కొంది.

**ప్రజాస్వామ్యం:**

అబ్రహం లింకన్ అభిప్రాయం ప్రకారం ప్రజాస్వామ్యం అంటే ప్రజల చేత, ప్రజల కొరకు, ప్రజల యొక్క ప్రభుత్వం. ఆర్టికల్ 326 ప్రకారం మనదేశంలో 18 ఏళ్లు నిండిన వయోజనులందరికీ కుల, మత, జాతి, వర్గ, లింగ వివక్షతో సంబంధం లేకుండా సార్వత్రిక వయోజన ఓటు హక్కు కల్పించారు. నిర్దిష్ట కాల పరిమితిలో ఎన్నికలు నిర్వహించి, ప్రజలు ఎన్నుకున్న ప్రజాప్రతినిధుల ద్వారా బాధ్యతాయుతమైన ప్రభుత్వాన్ని ఏర్పాటుచేస్తున్నారు. ఈ ప్రక్రియలో ప్రజల విశ్వాసం మేరకే ప్రభుత్వాల మనుగడ కొనసాగుతుంది. దీనిలో ప్రజలే పాలకులు, ప్రజలే పాలితులు. ప్రజాస్వామ్య ప్రక్రియ ద్వారా ప్రజలు పౌరులుగా ఎదుగుతారు.

1952లో జరిగిన తొలి లోక్‌సభ సార్వత్రిక ఎన్నికల్లో 17.32 కోట్లమంది ఓటర్లు పాల్గొన్నారు. 16వ లోక్‌సభ ఎన్నికల నాటికి వారి సంఖ్య 83 కోట్లకు చేరింది.

**గణతంత్ర రాజ్యం:**

భారతదేశం 1950, జనవరి 26న గణతంత్ర రాజ్యంగా అవతరించింది. దీని ప్రకారం సర్వోన్నతాధికారం ప్రజలకు, ప్రజలు ఎన్నుకున్న ప్రతినిధులకు ఉంటుంది. రాజ్యాధినేత వారసత్వంగా కాకుండా, నిర్ణీత పదవీ కాలానికి ప్రత్యక్ష లేదా పరోక్ష పద్ధతిలో ఎన్నికవుతారు.

**రాజకీయ వ్యవస్థ లక్ష్యాలు:**

ప్రజలందరికీ సాంఘిక, ఆర్థిక, రాజకీయ న్యాయాన్ని అందించడానికి స్వేచ్ఛ, సమానత్వం, సౌభ్రాతృత్వం అనే ఆదర్శాలను రాజ్యాంగంలో పొందుపరిచారు. శ్రేయస్సుకు ప్రాధాన్యం ఇవ్వడం వీటి లక్ష్యం.

సామాజిక న్యాయాన్ని సాధించే అంశాలను-ప్రాథమిక హక్కుల్లోనూ, ఆర్థిక న్యాయాన్ని సాధించే అంశాలను -ఆదేశిక సూత్రాల్లోనూ, రాజకీయ న్యాయాన్ని సాధించే అంశాలను ఎన్నికల ప్రక్రియలోనూ పొందుపరిచారు.

**చట్టం అమలు తేది:**

1949 నవంబరు, 26న రాజ్యాంగాన్ని ఆమోదించటం జరిగింది. కొన్ని అంశాలు నవంబరు 26 నుంచే అమల్లోకి రాగా మిగతావి 1950, జనవరి 26 నుంచి అమల్లోకి వచ్చాయి.